


# నవభూమి

## జిల్లా అనుబంధం

14 ఆగస్టు,2025 గురువారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## ప్రశాంత వాతావరణంలో

# గణేష్ ఉత్సవాలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి పిలుపు
- ఆగస్టు 27 నుంచి గణేష్ ఉత్సవాలు
- విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పని సరిగా అందించాలి
- గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు13:** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.ఆర్.ఓ. పద్మశ్రీ లతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, ఆ రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందని, జియో కో-ఆర్డినేట్స్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని మాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ లు మూసి వేయాలని అన్నారు. జిల్లాలోని డి.ఎల్.పి.ఓ లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుద్ధ్య చర్యల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు. గత ఏడాది మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన విధానం ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో నేటి డిప్యూటీ సీఎం

# పర్యటనను విజయవంతం చేయాలి



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు13 :** డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క నేడు గురువారం మండలంలో వివిధ గ్రామాల్లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డిసుధాకర్ రెడ్డి కోరారు .భట్టి విక్రమార్క చొరవతో మండలంలో 4 కోట్ల రూపాయలతో మంజూరైన ఎస్సిసబ్ ప్లాన్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాలు స్థానిక నాయకులతో కలిసి చేస్తారని తెలి పారు.ఉదయం11 గంటలకు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో 45 లక్షలు,11.30 గంట లకుపెద్దగోపవరంలో 85లక్షలు,12 గంట లకు బనిగడ్లపాడులో 1.75 లక్షలు, మధ్యాహ్నం1.30 గంటలకు బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో 40 లక్షలు,మధ్యాహ్నం 2 గంటలకు అయ్యవారిగూడెం గ్రామంలో 55 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగు తాయని సుధాకర్ రెడ్డి తెలిపారు.కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్ లు, డైరెక్టర్ లు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నాయకులు,రైతులు అధిక సంఖ్య లో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ఇసుక రవాణా అడ్డుకున్న గ్రామస్తులు

- కమలాపురం వద్ద భారీగా నిలిచిపోయిన లారీలు
- ప్రత్యామ్నాయం చూసుకోమంటున్న గ్రామస్తులు





**మణుగూరు ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం కమలాపురం గ్రామం వద్ద ఇసుక లారీలు భారీగా నిలిచిపోయాయి. చిన్నరాయి గూడెం రాంపూర్ నుంచి ఇసుక రవాణాను గ్రామాల మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇసుక రవాణా చేసుకోవాలని గ్రామస్తులు లారీలు అడ్డుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇసుక రవాణా అనేక గ్రామాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రధానంగా మండల పరిధిలోని చిన్నరాయి గూడెం నుంచి అనంతారం మీదుగా కమలాపురం, కట్టుమల్లారం, ఉడత నేని నగర్, పూజారి నగర్ మీదుగా మణుగూరు, కొత్తగూడెం ప్రధాని రహదారిపై ఇసుక రవాణా జరగాల్సి ఉంది. గోదావరి నుంచి సుమారు 40 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణా జరిగేందుకు చిన్నారి గూడెం అనంతారం గ్రామాల వద్ద టీజీఎండిసి ఇసుక రాంపులకు అనుమతి ఇచ్చింది. అనుమతి పొందిన సొసైటీలు రైజింగ్ కాంట్రాక్టు ద్వారా ఇసుకను తరలించేందుకు అనుసరిస్తున్న విధానాలు స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటంపై ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. మరి ఇతర వాహనాలు గ్రామాల్లో సంచరించే పరిస్థితి లేకపోవడం వల్ల కనీసం చిన్నపిల్లలను కూడా బడికి పంపించిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికైనా అత్యవసర వైద్యం అందించాలన్న కనీసం అంబులెన్స్ కూడా తమ గ్రామాల్లోకి వచ్చే అవకాశం లేదని కమలాపురం గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి మాత్రమే ప్రాధాన్యమిస్తూ అధికారులు మౌలిక వసతులు కల్పన కూడా మరిచిపోయి ఇసుక లారీలకు విచ్చలవిడి అనుమతులు ఇవ్వడం వల్ల గ్రామీణ రహదారిలో కూడా నడిచే అవకాశం లేని దుస్థితి దాపురించిందని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన 15 రోజులుగా విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక లారీలు మూలంగా పట్టణంలోని పాఠశాలలకు వెళ్ళటానికి పిల్లలు రెండు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి స్కూల్ బస్సు ఎక్కాల్సి వస్తుందని, ఇంతటి దారుణ పరిస్థితి విద్యార్థులు ఎదుర్కోవటం కళ్ళ ముందు కనిపిస్తున్న అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించకపోవడం గ్రామస్తులను ఆగ్రహాన్ని గురిచేసింది. గిరిజన గ్రామాలనుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థులను రవాణా చేసేందుకు మణుగూరు డిపో నుంచి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో నడుస్తున్న ఆర్టీసీ సర్వీస్ కూడా ఇసుక లారీల మూలంగా రద్దయిపోవటంతో పలువురు విద్యార్థులు మణుగూరు పట్టణం చేరుకోవడానికి వేరే అవకాశం లేక ఇళ్లలోనే ఉండిపోతున్నారు. ఆటోలు ద్విచక్ర వాహనాలు నడవాలన్న భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి నెలకొంది. ఉడతనేని నగర్ మొదలు చిన్నరాయి గూడెం వరకు నివసిస్తున్న అనేక కుటుంబాలు వ్యవసాయ ఆధారంగానే పనులు చేసుకుంటున్నాయి. ఈ కుటుంబాలు కూడా కూలీ పనులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. కేవలం ఐదు లక్షల క్యూబిక్ మీటర్ల ర్యాంప్ నడిస్తేనే ఇంత దారుణమైన పరిస్థితి నెలకొంటే రాబోయే కాలంలో ఇదేదారిపై 25 లక్షల క్యూబిక్ మీటర్ల రవాణా జరిగితే తమ గ్రామాల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇసుక లారీలు గ్రామాల మీదుగా కాకుండా వేరే మార్గం ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గ్రామస్తులు సూచిస్తున్నారు. ప్రజా అవసరాల కోసం రోడ్డుమీదికి వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. ఇదే కాకుండా లారీల రవాణా పెరగడంతో కాలుష్యం దాటి కూడా తట్టుకోలేకపోతున్నామని, ఇంట్లో వండుకున్న వంట కూడా ప్రశాంతంగా తినే పరిస్థితి లేదని సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న కమలాపురం రోడ్డుకు బదులు బదులు మరో మార్గం ఏర్పాటుపై చర్యలు చేపడతామని, స్పష్టమైన హామీ ఇస్తే తప్ప ఆందోళన నిర్మించేది లేదని హెచ్చరించారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత





**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 13:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30, 32 డివిజన్లకు చెందిన చల్ల రాములుకు రూ.26500, పొన్నెకంటి గోపీనాథ్కు రూ.2600 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం 31 వ డివిజన్లో అందజేశారు. బాధితులు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించాయి. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, పొన్నెకంటి రామకృష్ణ , మేళ్లచెరువు రవి, దండి రమేష్, ఏఐటీయూసీ నాయకులు ఆరెంపుల సతీష్, టేకుమట్ల శ్రీను, వేర్పుల బ్రహ్మం, మేళ్లచెరువు గురవయ్య, బద్దల మల్లయ్య, ఏర్పుల బాలు, నారపాటి వెంకటేశ్వర్లు, ఏర్పుల చిన్న, ఏపూరి పెద్ద గోపి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి గణపరపు ఉపేందర్, యువజన సంఘం సభ్యులు మామిడాల కిరణ్, పొన్నెకంటి రమేష్, మేళ్లచెరువు సాయి, ఏర్పుల సాయి, జిల్లా మధు, టేకుమట్ల సిద్దు, నారపాటి ఇషాంత్, అట్టూరి వినయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వరుడు వీరేంద్రబాబును ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాఘమయి దయానంద్



**తల్లాడ, నవభూమి, ఆగస్టు 13:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు పద్మావతి దంపతుల కుమారుడు వరుడు వీరేంద్రబాబును సత్తుపల్లి ఎమ్మెల్యే రాఘమ దయానంద్ అక్షింతల వేసి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్, దగ్గులరఘుపతి రెడ్డి, దీవెలకృష్ణయ్య, అన్నారుగూడెం మాజీ ఎంపీ టీసీ జోసఫ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కడప అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# అంగన్వాడీల ఆందోళనతో హోరెత్తిన కలెక్టరేట్

- కేసీఆర్ మారినా మా 2జి సెల్ మార్చారా రేవంతన్న
- కేసీఆర్ ఇచ్చిన సెల్ ఫోన్స్ కలెక్టరట్ ఎదుట పోసి బతకమ్మ అటపాటలు పాడిన అంగన్వాడీలు
- పాత 2జి సెల్ వద్దు 5జి సెల్ ఇవ్వాలన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్
- 10 రోజుల్లో కొత్త సెల్ అందిస్తాం: పీడీ లేనినా







**కొత్తగూడెం ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్టంలో అంగన్వాడీ సెంటర్స్ లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ పై ఎఫ్ ఎస్ ఆర్. పేరుతో ఈ క్వేసి, ఆధార్ లింక్ పేరుతో యుద్ధ ప్రాతిపదికన అప్ లోడ్ చేయాలని, పై అధికారులు వత్తిడి తెచ్చి ఇబ్బందులు పెడుతున్నారు అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఆరోపించారు. బుధవారం భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ ఆందోళన చేపట్టారు గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి అంగన్వాడీ టీచర్ కి 2జి సెల్ పొన్స్ ఇచ్చారు. 10 ఏళ్లు సెల్ వాడకంతో ప్రస్తుతం అన్ని సెల్ లు మూలనపడ్డాయని, ప్రభుత్వం మారినా నూతన 5జి స్పీడ్ తో నెట్ వర్క్ సెల్స్ అందుబాటులోకి వచ్చాక అంగన్వాడీ టీచర్లు కి కొత్త సెల్ ఫోన్ లు ఇవ్వకుండా కొత్త యాప్స్ యూస్ చెయ్యాలని అనటం ఎలా సాధ్యం అవుతుంది అన్నారు. ప్రభుత్వం అధికారులు గ్రౌండ్ లెవల్ లో జరుగుతున్న పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్య, ఆధార్ ఓటీపీ నంబర్స్ మ్యాచ్ కాకపోవటమ్ తో ఇబ్బందులు వస్తున్నాయి అని తక్షణం ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చెయ్యాలని, పెండింగ్ బిల్స్, బిఎల్ ఓ డ్యూటీ లు రద్దు చెయ్యాలని, ఎన్నికలు ముందు హామీ ప్రకారం 18 వేలు వేతనం అమలు చెయ్యాలి అని డిమాండ్ చేశారు. సమస్యలు తో కూడిన వినతి పత్రం ను ఏవో కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే జమలయ్య, అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా నాయకులు గోనే మణి, రెడ్డి అరుణ, భూక్యా లలిత, విజయ, ఇంద్ర, సంధ్య, రత్న కుమారి, చిన్నారి, సరోజ, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయాలి

- సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు పిలుపు



**కొత్తగూడెం ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** దేశంలో యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన మాదకద్రవ్య వ్యతిరేక సమావేశంలో ఆయన ప్రసంగించారు.

మాదకద్రవ్యాల వాడకం అత్యంత ప్రమాదకరమైందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే నేడు మాదకద్రవ్యాలు, గంజాయి విచ్చలవిడిగా వివిధ రూపాల్లో లభ్యమవుతుండటంతో యువకులు, విద్యార్థులు కూడా వీటికి బలైపోతున్నారని ఇది సమాజపరంగా అతి ఘోర పరిణామం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ వ్యక్తి ఈ విషయంలో తీవ్రంగా స్పందించాలని, మాదకద్రవ్యాల దురలవాటుపై పోరాటం చేయాలని, దీనికి సంబంధించిన సమాచారం ఏదైనా ఉన్నట్లయితే సంబంధిత ప్రభుత్వాధికారులకు అందిస్తూ, వీటి వినియోగాన్ని అరికట్టడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. భారతదేశం గొప్ప మానవ వనరులు గల దేశం అని, ఇటువంటి దేశంలో మానవ వనరులను కలుషితం చేస్తున్న, నిర్వీర్యం చేస్తున్న మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఈ దురలవాటును సమూలంగా అంతం చేయడానికి కంకణ బద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి ఎం. సుభాని మాట్లాడుతూ గతంలో వివిధ కారణాలతో దేశాల మధ్య యుద్ధాలు జరుగుతుండేవని, ఇప్పుడు తమకు గిట్టని దేశం పై యుద్ధం చేయడం కన్నా ఆ దేశంలోని యువతకు మాదకద్రవ్యాలను సరఫరా చేసి, యువతను నిర్వీర్యం చేయడం ద్వారా తమ దుష్టపన్నా గాలను అమలు జరుపుతున్నాయని విమర్శించారు. కనుక మాదకద్రవ్యాలనుండి యువతను ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఒక దేశభక్తియుతమైన కార్యక్రమంగా ప్రతీ ఒక్కరు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గు మార్కెటింగ్ శాఖాధిపతి శ్రీ తాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

- కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను ప్రైవేట్ కంపెనీలకు దోచి పెడుతుంది



**ములకలపల్లి ఆగస్టు 13 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేటర్ శక్తులకు కట్టబెట్టడాన్ని దేశ ప్రజలు అందరు ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నగరికంటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన అనంతరం మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ సంపదను కారు చౌకగా గుర్తు పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని దానికోసం చట్టసభల్లో సైతం కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు చేస్తూ అనునిత్యం వారి సేవలో తరిస్తున్నదని ఇది దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టని అన్నారు. దేశ ప్రజలందరూ దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, మధు, రవికుమార్, పాయం ముత్తయ్య, మడకం ఉంగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు

## సిఈఐఆర్ పోర్టల్‌లో 9 మొబైల్ ఫోన్లు అందజేత: వన్‌టౌన్ సిఐ కరుణాకర్



**కొత్తగూడెం ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** సిఈఐఆర్ పోర్టల్ లో ద్వారా తొమ్మిది మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ బుధవారం పోలీస్ స్టేషన్ లో అందజేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో పోగొట్టుకున్న భాదితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టామన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న తొమ్మిది మంది భాధితులకు అందించమన్నారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.

## కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన సిఐ



**జూలూరుపాడు,ఆగస్ట్ 13 (నవభూమి ప్రతినిధి)–** స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ లక్ష్మీ బుధవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయన్ని సందర్శించారు. వారి ఆధ్వర్యంలో నిషేధిత మాదక ద్రవ్యాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞచేయించారు. విద్యాలయాన్ని కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యా ప్రాముఖ్యత ను వివరించి బాగా చదువుకొని దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి,విద్యాలయం ప్రత్యేక అధికారి పద్మజ,హెడ్ కానిస్టేబుల్ దయానంద్, కానిస్టేబుల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మరో 3 రోజుల పాటు అతి భారీ వర్షాలు


### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండి రమేష్ విజ్ఞప్తి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14 :** రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బండి రమేష్ సూచించారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను తాకరాదు. రోడ్లపై ప్రయాణిస్తున్నప్పుడు మాన్‌హోల్స్, డ్రైనేజీలను గమనించాలన్నారు.

# మండలంలో దంచి కొడుతున్న వర్షాలు

- వరదలతో నీట మునిగిన వరి,పత్తి పంటలు,
- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు









**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు13 :** ఎర్రు పాలెం మండలంలో మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకు భారీ వర్షాలు దంచి కొడుతునే ఉన్నాయి.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో బుధవారం ఉదయం నుండి మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతూనే ఉంది.ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో సురేంద్ర నాయక్ మండలంలో అన్ని గ్రామాల కార్యదర్శు లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వర్షపరిస్థితులపై సమీక్షచేసి కార్యదర్శులు గ్రామాల్లోనే ఉండి ఎటువంటి నష్టం జరగ కుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నా రు.తాసిల్దార్ ఉషాశారద మాట్లాడుతూ అల్పపీడనంతో జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురిసేఅవకాశాలు న్నాయనివాతా వరణం శాఖ తెలిపిందని 14,15,16,17 తేదీలలో మండలంలో కూడా భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని, వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిందని తెలిపారు.బుధవారం రెవెన్యూ అధికారులు రవికుమార్,జగ దీష్,సర్వేయర్ రాజశేఖర్ల తో కలిసి నీటి లో మునిగినపంట పొలాలను,లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఆయా గ్రామాల కార్యదర్శులకు అప్రమత్తంగా ఉండాలని, అన్ని గ్రామాల అధికారులు గ్రామం విడిచి పోకుండా రాత్రికి గ్రామాలలోనే ఉండి పరిస్థితులనుపర్యవేక్షించాలని సూచించా రు.ఎంపీడీవో కార్యాలయ అధికారులు, తాసిల్దార్ కార్యాలయఅధికారులు అంతా హెడ్ క్వార్టర్ లోనే ఉండి వర్షవేగాన్ని గమ నిస్తూ మండల ప్రజలను అప్రమత్తం చేస్తా మన్నారు.ఖమ్మంజిల్లాలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాకు ఎల్లో నుంచి రెడ్ హెచ్చరికలు వాతావరణశాఖ జారీచేసిందని తాసిల్దార్ తెలిపారు.చుట్టు పక్కల ప్రాంతాలలో వర్షంపడి ఎర్రుపాలెం మండలంలోకి వరదనీరు భారీగా వచ్చే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో లోతట్టు గ్రామాలన్నీ జల మయమయ్యే అవకాశం ఉందన్నారు.దయచేసి ప్రజలందరూ తమ ప్రయాణాలు వాయిదావేసుకొని జాగ్రత్తగా ఉండాలని తాసిల్దార్ సూచించారు.వాతా వరణం నెమ్మదించి వర్షాలు తగ్గేవరకు రైతులు,మహిళలు,యువకులు,కూలీలు, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నడుచు కోవాలని తాసిల్దార్ అన్నారు. ముఖ్యంగా చేపలవేటకుఎవరువెళ్లవద్దని, సరదాగా కూడా వరదప్రాంతాలకు వెళ్ళ వద్దని అన్నారు.ప్రజలకు ఇబ్బందికర పరి స్థితులు సంభవించినప్పుడు తహశీల్దార్/ రెవిన్యూశాఖ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# విజబుల్ పోలిసింగ్‌తో నేరాల నియంత్రణ

- క్షేత్రస్థాయిలో రాత్రి గస్తీపై దృష్టి
- రైల్వే స్టేషన్, బస్టాండ్ లో విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడి
- నేర నియత్రణలో భాగంగా హెూటల్స్, లాడ్జీలలో సోదాలు, అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ
- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు
- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛద్దంగా ముందుకు రావాలని విజ్ఞప్తి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్





**ఖమ్మం క్రైం, నవభూమి ఆగస్టు 13 :** నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సుమారు 50 హెూటళ్ళు, లాడ్జిలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కట్టడిలో పురోగతి సాధించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛద్దంగా ముందుకు రావాలని,వ్యాపారస్తులు ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





## పంటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు



**టేకులపల్లి ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల బృందం బుధవారం టేకులపల్లి మండలంలో పర్యటించి వివిధ పంటలను పరిశీలించడం జరిగింది. పర్యటనలో భాగంగా మండలంలోని బోడు గ్రామంలో ఓరి పత్తి మొక్కజొన్న పంటలను వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయా రైతులకు పంటలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు అదేవిధంగా ఆయా పంటలకు కలుపు మందు ఇతరత్రా మందులను ఏ విధంగా వాడాలో వారు రైతులకు సవివరంగా తెలియజేశారు. శాస్త్రవేత్తల బృందల్లో సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ భరత్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ హేమ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త శివ ఉన్నారు. వారి వెంట బోడు ఏరియా వ్యవసాయ విస్తరణాధికారి రమేష్, స్థానిక రైతులు భూక్య సైదులు,నరేందర్,సక్రు ఉన్నారు

## ప్రభుత్వ పథకాల అమలు, నిర్వహణపై సమీక్షా సమావేశం





**టేకులపల్లి ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మల్లేశ్వరి బుధవారం మండల పరిధిలో పనిచేస్తున్న అందరు కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది అందరితో ప్రభుత్వ పథకాల అమలు, నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఇందిరమ్మ ఇల్లు, వన మహోత్సవం, మరియు ఇతర కార్యక్రమంలో సమీక్ష చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, అదనపు కార్యక్రమ అధికారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## రాబోయే 3-4 రోజులలో భారీ నుండి భారీ వర్షం కురిసే అవకాశం: వాతావరణ శాఖ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** నీటిపారుదల విభాగం అధికారులందరూ తమ విధి స్థలంలో మాత్రమే నిలబడాలని అధిక వర్షం కారణంగా ఏదైనా ప్రమాదం/ప్రమాదానికి వ్యతిరేకంగా పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థించారు. అన్ని నీటిపారుదల అధికారుల సెలవు రాబోయే 4 రోజులు రద్దు చేయబడుతుంది.అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు / జలాశయాలు/ కాలువలు/ ట్యాంకులు మొదలైన వాటిపై జాగ్రత్తగా చూసుకోవాలిభారీ వర్షాల కారణంగా ఏదైనా ఉల్లంఘన లేదా నష్టం యొక్క మొదటి సంకేతం వద్ద, దయచేసి మీ జిల్లా కలెక్టర్, మీ జిల్లా చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్ ఇన్ చీఫ్ కు తెలియజేయండి. అన్ని జిల్లాల్లో అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు / ట్యాంకులు మొదలైన వాటిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంజనీర్ ఇన్ చీఫ్ అభ్యర్థించారు

# డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై మోడీ పెదవి విప్పాలి

- ఓటర్ జాబితా అవకతవకలపై నిజాలు నెగ్గుతేల్చాలి
- కార్మిక చట్టాల రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలి
- పాల్వంచలో డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ దిష్టిబొమ్మల దగ్ధం





**పాల్వంచ ఆగస్టు 13 నవభూమి ప్రతినిది:** డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న సుంకాలపై మోడీ పెదవి విప్పాలినీ సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ(ఎంఎల్), టియుసిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కొత్వాల్ శ్రీనివాసరావు, దొడ్డ రవి కుమార్, కల్లూరి కిషోర్, గొని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జాతీయ పిలుపులో భాగంగా డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశం పై 25% సుంకాలను, రష్యాతో చమురు వాణిజ్య ఒప్పందానికి శిక్షాత్మక పన్నును విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన బెదిరింపులను తీవ్రంగా ఖండించారు. ఇది రష్యాతో దాని వాణిజ్య సంబంధాలతో సహా భారతదేశాన్ని నిర్దేశించే లక్ష్యంతో కూడిన ఆర్థిక బలవంతపు చర్య. ఈ దూకుడు చర్యలు అమెరికా వాణిజ్య విధానాల కపటత్వాన్ని బహిర్గతం చేస్తాయినీ, ఇవి సార్వభౌమ దేశాలను బెదిరించడానికి సుంకాలను ఆయుధంగా మారుస్తాయినీ విమర్శించారు. భారత ప్రభుత్వం ఈ బెదిరింపులకు సున్నితంగా లొంగిపోవడం కూడా అంతే ఆందోళన కరమైనదినీ, ఇది పాశ్చాత్య సామ్రాజ్యవాద ప్రయోజనాలకు దాని పెరుగుతున్న విధేయతను ప్రతిబింబిస్తుందినీ అన్నారు. ఇటీవల సంతకం చేయబడిన భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందంలో ఈ లొంగుబాటు మరింత స్పష్టంగా కనిపిస్తుందినీ, ఇది విదేశీ కార్పొరేట్ లాభాల బలిపీఠం వద్ద భారతదేశ రైతులు, కార్మికులు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని త్యాగం చేసే ఒప్పందంనీ అన్నారు. బెదిరింపులను గట్టిగా తిరస్కరించే బదులు, కేంద్ర ప్రభుత్వం మౌనంగా స్పందించింది, యుఎస్ఏ కి అనుకూలంగా భారతదేశం వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని రాజీ చేయడానికి తన సంసిద్ధతను సూచిస్తుందిని, ఈ లొంగుబాటు మరింత దోపిడీకి దారితీసే భారతదేశం-యుఎస్ వాణిజ్య ఒప్పందానికి మార్గం సుగమం చేస్తుందినీ, ఇది కార్గిల్ వంటి అమెరికన్ వ్యవసాయ వ్యాపార సంస్థలకు భారతదేశ పాడి పరిశ్రమ, వ్యవసాయానికి అపరిమిత ప్రాప్యతను ఇస్తుందినీ, దీని ఫలితంగా ధరలు కుప్పకూలిపోతాయినీ, వ్యవసాయ సమాజాన్ని నాశనం చేయడంతో పాటు దేశ ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందినీ పేర్కొనారు. ఇది భారతదేశంలో పారిశ్రామికీకరణను, నిరుద్యోగాన్ని కూడా పెంచుతుందినీ ఆవేదన వక్తం చేశారు. భారతదేశం-యుకె సిఇటిఎ, భారతదేశ ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ ఆర్థిక స్వావలంబనపై కూడా ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఈ ఒప్పందం బ్రిటిష్ వ్యవసాయ వ్యాపారాలు చౌకైన పాడి, గోధుమ మాంసంతో భారత మార్కెట్లను నింపడానికి అనుమతిస్తుందని, ఇది భారతదేశం-ఆసియాన్ ఎఫ్టిఎ వల్ల కేరళలో రబ్బరు ధరలు 70% పడిపోయిన వినాశనాన్ని ప్రతిబింబిస్తుందిని అన్నారు. ఈ ఒప్పందం భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగాన్ని బ్రిటిష్ కార్పొరేట్ టేకోవర్‌లకు తెరుస్తుందినీ, ఆసుపత్రుల ప్రైవేటీకరణను వేగవంతం చేస్తుందినీ, ఔషధ గుత్తాధిపత్యాన్ని విస్తరించిందినీ అన్నారు. కార్మికుల సమ్మె, రైతుల నిరసనలు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక మరియు రైతు వ్యతిరేక విధానాలను వదులుకోలేదునీ విమర్శించారు. ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్‌లు రుణ మాఫీలకు చట్టపరమైన హామీని తిరస్కరించడంతో తన కార్పొరేట్ అనుకూల ఎజెండాను కొనసాగించిందన్నారు . కార్పొరేట్ దురాశ కోసం కేంద్ర ప్రభుత్వం జల్, జంగల్, జౌర్ జమీన్ (నీరు, అడవులు మరియు భూమి) హక్కులపై ప్రజలపై వినాశకరమైన దాడిని కొనసాగిస్తోందినీ. అభివృద్ధి అనే ముసుగులో, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, పాత చట్టాలను ఉపయోగించి బలవంతంగా భూసేకరణ చేయడంలో కూడా ఇది కొనసాగుతోందినీ. ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రజా సేవలను ప్రైవేటీకరించడం, అమ్మడం అనే దాని విధానంనీ, జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా దూకుడుగా కొనసాగుతోందని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, చెరుకూరి శేఖర్ బాబు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, బిక్కులాల్, లాల్ సింగ్, కరీం, సురేష్, సుధాకర్, ప్రభాకర్ రామకృష్ణ రామాచారి, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న, ఆచార్యులు, బద్ది కిషోర్, పైడిపల్లి దుర్గా మహేష్, కాపర్తి వెంకటాచారి, చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, సీపీఎం నాయకులు తులసిరామ్, కతోజు సత్య, నిరంజన్, బి కాంతి, బి మాధవి, బి నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు, రామ్ శెట్టి నరసింహారావు, ఎర్నం శ్రీను, కే నరసింహారావు, సురేష్, రాజేష్, వెంకటేశ్వర్లు, టియుసిఐ నాయకులు గోనెల రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్ పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలంలో రూ.30 లక్షల అభివృద్ధి పనులు

- సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





**అశ్వాపురం ఆగస్టు 13 నవభూమి:** అశ్వాపురం మండలంలో గల సీతారామపురం, నెల్లిపాక గ్రామాలలో 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గ్రామస్తులకు తెలియపరుస్తూ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలియపరచిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలోఎమ్మార్వో ఎం మనిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డి ఈ వెంకటేశ్వరరావు, ఏఈ చక్రధర చారి, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, యండి షరీఫ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కందుల లక్ష్మణ్, హర్ష నాయక్, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, కోలా శశికాంత్, గుర్రం తిరుపతి, రావులపల్లి నరసింహారావు, వల్లేపోగు బాబు, పద్దం నరసింహారావు, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ కేంద్ర మంత్రి శ్రీమతి రేణుకా చౌదరి పుట్టినరోజు వేడుకలు





**తల్లాడ, నవభూమి, ఆగస్టు 13:** తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీవెన కృష్ణయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్, విజయకుమార్ వారి చేతుల మీదగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేణుకా చౌదరి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు కాంగ్రెస్ పార్టీలో అనేక కార్యక్రమాలు ప్రధాన పాత్ర వహించిన ఘనత రేణుక చౌదరికి దక్కుతుందని ఎమ్మెల్యే రాఘమయి వారి యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అభిమానులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాలతో ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోండి



**గార్ల, నవభూమి, ఆగస్టు 13:** తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా సంబంధిత శాఖాధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ అధికారులకు సూచించారు. వరద నీటితో ఉధృతం ప్రవహిస్తున్న గార్ల సమీపంలోని పాకాల ఏరు రోడ్ వే కమ్ చెక్ డ్యాం ను బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ డ్యాం వద్ద బారికేడ్లను ఏర్పాటు చేయడం తో పాటు పోలీస్ పహారా నిర్వహించాలని, ప్రజలు, వాహనదారులు రాకపోకలను నివారించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గార్ల - బయ్యారం సిఐ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నీరు తాగెదెట్లా?



**రుద్రంపూర్ ఆగస్టు 13 నవభూమి:** కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయం, వారి సంక్షేమం కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని చెప్పే సింగరేణి యాజమాన్యం కార్మికులు, వారి కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించలేక పోతుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇక్కడ ఇండ్లలో ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్ గాని, ఇతర వాటర్ ఫిల్టర్ లను గాని కార్మికులు వాడరు. ఎందుకంటే సింగరేణి యాజమాన్యం తమకోసం స్వచ్ఛమైన నీటిని ఇస్తుందని వారికి ఉన్న నమ్మకం. కానీ ఆ నమ్మకం సన్నగిల్లుతుంది. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ నుండి కార్మిక ప్రాంతాలైన రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ప్రాంతాల్లో నివాసముండే కార్మికులు, అధికారుల ఇళ్లకు నీటిని సరఫరా చేస్తుంటారు. ఇటీవల నీటిని టీడీఎస్ పరికరం ద్వారా పరిశీలిస్తే 973 పి.పి.ఎం (పార్ట్స్ పర్ మిలియన్) చూపించింది. ఈ స్థాయిలో పి.పి.ఎం చూపెట్టడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువుల విక్రయాల్లో డీలర్లు విధిగా నిబంధనలు పాటించాలి

**గార్ల, నవభూమి, ఆగస్టు 13:** ఎరువులు అమ్మకాల్లో ప్రభుత్వ నిబంధనలను డీలర్లు విధిగా పాటించాలని, ఈపాస్ మెషిన్ తోనే ఎరువుల అమ్మకాలు జరపాలని నిబంధనలు పాటించని డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయ నిర్మల హెచ్చరించినారు. మండల కేంద్రమైన గార్ల,పుల్లూరు గ్రామాల్లోని పలు ఎరువుల విక్రయాల కేంద్రాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ లో ఓ ఫారం పొందు పరచిన ఎరువులనే రైతులకు అమ్మాలని, స్టాక్ బోర్డు లో ఎరువుల నిల్వలు, ధరల పట్టికను రైతులకు కనపడే విధంగా ఏర్పాటు చేయాలని, స్టాక్ రిజిస్టర్ లు ప్రతి రోజు అప్డేట్ చేయాలని ఈపాస్ మెషిన్ లో ఉన్న ఎరువుల స్టాక్ రిజిస్టర్ లో నిల్వ ఎరువులు, గోడౌన్ స్టాక్ తో సరిపోవాలని స్టాక్ లో హెచ్చు, తగ్గులు వుంటే సంబంధించిన డీలర్ల పై శాఖపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. రైతులకు ఎరువులు పంటల అవసరానికి తగిన విధంగా పంపిస్తున్నామని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. యూరియా కు బదులుగా పర్యావరణ%శీ% నకు ముప్పు లేని నానో యూరియా అందుబాటులో ఉన్నదని ఎకరాకు అర లీటర్ నానో యూరియా ను అన్ని



పంటలకు పిచికారీ చేయవచ్చునని, కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలని, భూమిలో కరగలేని స్థితిలో బాస్వరం నిల్వలు ఉన్నాయని వాటిని కరిగించి మొక్కకు అందేలా పి ఎస్ బి ని ఎకరాకు ( ఫాస్ఫో బాక్టీరియా ) ఒక లీటర్ చొప్పున ఇసుక లో కలిపి వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి









**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 13:** పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు, ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న విశ్వామిత్ర చౌహాన్

**రుద్రంపూర్ ఆగస్టు 13 నవభూమి:** పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ వృక్ష మిత్రుడిగానే కాకుండా సమాజ సేవలో నేను సైతం అంటూ చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన జయరాం తనయుడు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. కొత్తగూడెం కు చెందిన మనం దిన పత్రిక కొత్తగూడెం ఇంచార్జి జంపన్న సతీమణి, మహిళా ఉద్యమ నాయకురాలు జాడి మంజుల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ తన కిడ్డీ బ్యాగులో దాచుకున్న పాకెట్ మనీ 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు తన సొంత డబ్బులతో మొక్కలు కొనుగోలు చేసి మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు సమాజానికి ఉపయోగపడే వృక్ష జాతికి చెందిన మొక్కలు నాటుతూ ఎంతోమంది ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్ సాటి వారికి



సహాయం చేయాలనే గొప్ప దృక్పథం కలిగి ఉండడం పట్ల జిల్లా వాసులు శభాష్ అని కితాబు ఇస్తున్నారు, హ్యాట్సాఫ్ విశ్వామిత్ర అని కొనియాడుతున్నారు

## భూ భారతి రెవెన్యూ సదస్సులో తొలి దరఖాస్తు సక్సెస్

### హర్షం వ్యక్తం చేస్తున్న అశ్వాపురం రైతులు




**అశ్వాపురం ఆగస్టు 13 నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులలో అశ్వాపురం మండలం నుండి బుధవారం తొలి అప్లికేషన్ సక్సెస్ ఫుల్ గా రిసిస్ట్రేషన్ చేసారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మణిదర్ మీడియా తో మాట్లాడుతూ అశ్వాపురం రెవిన్యూ పరిధిలో జగ్గారం గ్రామ నివాసితుడు ఎల్లావుల శ్రీనివాస రావు గత పిబ్రవరి నెల లో మరణించగా.. ఇటీవల వారు రెవిన్యూ సదస్సు లో దరఖాస్తూ చేసుకొన్నారు.. తహసీల్దార్ ఆ భూమి కి సంబందించిన కుటుంబ సభ్యులందరికి నోటిస్ లు జారీ చేసిన 10 రోజుల తర్వాత ఎటువంటి అభ్యంతరాలు నమోదు కానందున బుధవారం రోజు శ్రీనివాస్ భార్య అయిన ఎల్లావుల ధనమ్మ కి సక్సెషన్ రిసిస్టేషన్ చేసారు..రైతు కుటుంబం అంత హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమం లో ఆపరేటర్ అనుదీప్, రేణుక, సాగర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వామపక్షాలు



**జూలూరుపాడు, ఆగస్ట్ 13 (నవభూమి ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా భారత్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ ల పేరుతో చేస్తున్న రౌడీయిజాన్ని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలో వామపక్ష అనుబంధ సంఘాల సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో కొమరం భీమ్ చౌరస్తాలో ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ బి జె పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని ప్రభుత్వ రంగ పరిశ్రమలు, అడవుల్లోని సహజ ఖనిజ సంపదలను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని దుయ్యబట్టారు. కార్పొరేట్లకు అమెరికాతో సంబంధాలు ఉండుట వలన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న రౌడీయిజాన్ని ప్రధాని ఖండించలేకపోతున్నారని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పి వ్యవసాయ రంగ నిపుణుడు ఎం ఎస్ స్వామి నాథన్ సిఫారసులను అమలు చేయకుండా రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చారని,29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల పొట్ట కొట్టారని అందుకే గత పార్లమెంటు ఎన్నికలలో పూర్తి మెజారిటీ లేక చతికిల పడిందని అన్నారు. ఇదే కొనసాగితే మోడీ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సి పి ఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి భానోత్ ధర్మ,న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్ వామపక్ష పార్టీల నాయకులు ఎల్లంకి మధు,యాస రోశయ్య, గార్లపాటి వెంకటి,రాయల సిద్దు,చాంద్ పాషా వీరభద్రం,బోడ అభిమిత్ర,అశోక్,పత్తిపాటి మహేష్, రాజేశ్వరరావు,పవన్ బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ బీ.ఫార్మసీ ఫలితాల విడుదల

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13 :** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) నాలుగో సంవత్సరం రెండో సెమిస్టర్ బీ.ఫార్మసీ (రెగ్యులర్/సప్లిమెంటరీ) జూలై 2025 పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేసింది. మొత్తం 5,573 మంది విద్యార్థులు రిజిస్టర్ కాగా, 5,433 మంది పరీక్షలకు హాజరయ్యారు.

## తల్లాడ మండలంలో ఎమ్మెల్యే చేతుల మీదగా

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**తల్లాడ, నవభూమి, ఆగష్టు 13:** తల్లాడ మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మండలం మొత్తంగా 113 సిఎంఆర్ఎఫ్ చెక్కుల గాను 32 లక్షల 73 వేల 500 రూపాయల చెక్కులను మండలంలోని ప్రతి గ్రామానికి, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య యోగక్షేమాలు కనుక్కొని. తను ఒక డాక్టర్ కనుక ఆరోగ్యరీత్యా తగు సూచన చేస్తూ వారికి మంజూరైన సీఎం రిలీఫ్ చెక్కులను అందించడం జరిగింది రంగంబంజర, మన్సూర్ తండా, నూతనకల్, వెంకన్నపేట (గూడూరు), అన్నారుగూడెం, బాలపేట, మల్లారం, తల్లాడ, నారాయణపురం, గొల్లగూడెం, మంగాపురం, పిన్నపాక, కేశ్వాపురం, కుర్నవల్లి, బస్వాపురం, కలకోడిమా, ముద్దునూరు, మిట్టపల్లి, పలు గ్రామాల్లో సీఎం రిలీఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.






# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు
- అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మంక్రైం, నవభూమి, ఆగస్టు 13:** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశ ముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బుధవారం నగరంలోని కాల్వవొడ్డు మున్నేరు, ప్రకాష్ నగర్ మున్నేరు ప్రాంతాలను మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలెవరు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.మరో మూడు రోజులు ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉంటుంది కాబట్టి వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

- తెలంగాణ క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువత సేవల మంత్రి, వకిటి శ్రీహారీ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం చాలా అవసరం అని పేర్కొన్నారు. ఈ రోజు, అతను వివిధ ప్రదేశాలను సందర్శించాడు – మక్తాల్, అట్మకూర్, నార్వా, ఉట్కూర్, అమరాచింటా వానపార్తి యొక్క మండల్ ప్రధాన కార్యాలయాలు – క్రీడా మైదానాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం సమీక్షించడానికి మరియు ప్రణాళిక చేయడానికి అధికారులతో పాటు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందాలంటే, మండల్ నియోజకవర్గ ప్రధాన కార్యాలయాలు తగినంత క్రీడా మౌలిక సదుపాయాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు.

# ఘనంగా ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ 73వ పుట్టినరోజు వేడుకలు



**రుద్రంపూర్ ఆగస్టు 13 నవభూమి:** ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, నాయకులు కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జే వి ఆర్ ఓ సి.పి, కిష్టారం ఓ సి పి, మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్స్ లలో కేక్ కటింగ్ చేయడం, చెట్లు నాటడం, గుడిలో అర్చన (పూజ) కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి వృద్ధాశ్రమ, అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణిలో ఉద్యోగుల పక్షాన నిలబడి యాజమాన్యంతో మాట్లాడి ఎన్నో హక్కులను సాధించడం జరిగింది, రానున్న రోజులలో పదవులు అధిరోహించాలని, వారు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ, వారికి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా హార్దిక శుభాకాంక్ష లు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజు, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబర్రావు, చిన్ని, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, గుడివాడ సీతారామరాజు, జీదుల రాజేశ్వరరావు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఎం.కొమురయ్య, జానీపాష, జల్లి కిరణ్, సురేందర్, రాజశేఖర్, ఘన్ శ్యామ్, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్, మోహన్, రహీం, ప్రసాద్, వేణుగోపాల్, సవిర్, రవీందర్ కొప్పుల కుమార్, ఉద్యోగులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, పాల్గొన్నారు

# ఎక్కడి వేసిన చెత్త అక్కడే, ఏరియాలో పారిశుధ్య నిర్వహణ లేమి



**రుద్రంపూర్ ఆగస్టు 13 నవభూమి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పారిశుధ్య నిర్వహణ గాడి తప్పుతోంది. చెత్త రహిత ఏరియాగా తీర్చిదిద్దాల్సింది పోయి ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. నిత్యం పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ కేవలం అధికారులు ఉండే ఎన్ సి, ఏ టైపు, బీ టైపు క్వార్టర్స్ వరకే పనులు చేస్తున్నారని, కార్మిక ప్రాంతాల్లో పరిశుధ్యం పూర్తిగా లోపించింది. చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్, రిక్షాలు ఉన్నప్పటికీ వాడక పోవడంపై కార్మికులు ప్రశ్నిస్తున్నారు. అన్నీ ఉన్నా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వినియోగించేలా చర్యలు తీసుకుపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

# నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. నాగిరెడ్డి సూచన

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** నిరంతర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి. నాగిరెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా నీటి మునిగే ప్రమాదం ఉన్న ప్రదేశాలు, కాలువలు, చెరువులు, వాగులు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అవసరమైతే వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులకు లేదా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమాచారం అందించవచ్చని చెప్పారు. ప్రజల భద్రతే తమ ప్రాధాన్యం అని పేర్కొన్న పి. నాగిరెడ్డి, ఏవైనా అత్యవసర సహాయక చర్యల కోసం పార్టీ తరఫున సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందుల జగదీష్

- ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీష్‌ను అభినంధించిన రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నరాల రుక్మారావు, రఫీ



**ఖమ్మం, ఆగస్టు 13 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం పౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు నరాల రుక్మారావు, రఫీ లు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిగూడెం – మారెమ్మతల్లి గుడివద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ... అసోసియేషన్ లో సీనియర్ గా నిబద్ధత కలిగి పనిచేస్తున్న ఖమ్మం జిల్లా కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మ్యారేజ్ బ్యూరోల మీడియేటర్ ల సమస్యల పరిష్కారం కోసం, అదేవిదంగా సంఘం బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని, ఎక్కడో ఉన్న అమ్మాయిని, మరెక్కడో ఉన్న అబ్బాయిని కలిపి వివాహం చేయడం అది ఎంతో పుణ్యకార్యమని అన్నారు. సమాజంలో 26ఏళ్లుగా అనుభవమున్న తనను అధ్యక్షునిగా, మహ్మద్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి తోడ్పడతానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాబు, వెంకటనారాయణ, చంద్రకళ, సంధ్యారాణి, కర్నాటి నాగమణి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాప్ యజమానులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసుకోవాలి

- వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- ఎస్పీ రోహిత్ రాజు






**కొత్తగూడెం ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో బుధవారం సమావేశాన్ని పట్టణంలోని ఐ ఎం ఏ ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు సూచనలు చేశారు. బంగారు నగల దుకాణాల యజమానులు వారి దుకాణాలలో, పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని, ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దొంగతనాలు జరగకుండా అరికట్టడానికి పోలీసుల సూచనలను పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశా మన్నారు. బంగారు నగలు వ్యాపారస్తులు తమ దుకాణాల పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. తమ తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి, వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని సూచించారు. తమ దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాలలో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా మరియు పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ హెచ్ ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీ కళాశాలలో 28న ఒరియెంటేషన్ ప్రోగ్రామ్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13:** జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్ లో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ ప్రోగ్రామ్ 2025 ఈ నెల 18 న (ఆగస్టు) నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటలకు అన్ని విభాగాల టీజర్స్‌తో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. దీప ప్రజ్వలన అనంతరం సిఆర్ సి చైర్పర్సన్ ప్రొఫెసర్ వి. పార్వతి స్వాగత ప్రసంగం చేయనున్నారు. ముఖ్య అతిథిగా హాజరయ్యే జేఎన్‌టీయూ హెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీ. కిషన్‌కుమార్ రెడ్డి విద్యార్థులకు మార్గదర్శనం చేయనున్నారు. జేఎన్‌టీయూ హెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్‌కుమార్ రెడ్డి లు తమ సందేశాలు అందించనున్నారు.